క్లుప్తంగా

మంత్రిని సన్మానించిన వాల్మీకి నాయకులు

మదనాపురం: బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపించినందుకు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఆదివారం ఐక్య వాల్మీకి స్టీరింగ్ కమిటీ సభ్యులు, మండల వాల్మీకులు సన్మానించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నిస్తుందని చెప్పారు. ఇచ్చిన మాటకు సీఎం కేసీఆర్ కట్టుబడి అసెంబ్లీ తీర్మానం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుమన్న, భీమన్న, పెంటన్న, వెంకటన్న, రాములు, నాగేంద్రం నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): మంత్రి నిరంజన్‌రెడ్డిని పెద్దమందడి మండల వాల్మీకి బోయలు ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మధులత, బాజశేఖర్, నర్సింహ తదితరులు ఉన్నారు.

జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఆంజనేయులు



వీపనగండ్ల: అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మేకల ఆంజనేయులు ఎంపికయ్యారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హౌరాలో నిర్వహించిన సంఘం జాతీయ మహాసభల్లో ఈయనను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికపై వివిధ ప్రజాసంఘాల నాయకులు కృష్ణయ్య, నిరంజన్, తదితరులు అభినందించారు. ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని మేకల ఆంజనేయులు తెలిపారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ రామేశ్వర్‌రెడ్డి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో వాట్సప్, పేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలలో ఎంతో మంది సైబర్ నేరగాళ్లు యువతను మోసం చేస్తున్నారన్నారు. ఏదైన తెలియని నంబర్ నుంచి మెసేజ్‌లు వస్తే వాటికి సమాధానం ఇవ్వవద్దని, ఏమైనా ఇబ్బందులు వస్తే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. అంతేకాకుండ తల్లిదండ్రులు చిన్నపిల్లలకు సెల్‌ఫోన్, బైక్‌లు ఇవ్వకూడదని ఎస్ఐ సూచించారు.

వైభవంగా నీలకంఠస్వామి పల్లకీసేవ



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం హనుమాన్‌నగర్ వీధిలోగల శ్రీనీలకంఠ మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ముంగిపు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ మూర్తులకు రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన నీలకంఠస్వామి పల్లకీసేవ అత్యంత వైభవంగా సాగింది. ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి పల్లకీసేవలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు చేసిన దైవనామస్మరణతో ఆప్రాంతమంతా మారర్మోగ్రింది. పలకీసేవ ఎదుట భక్తులు భజనలు చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శివశంకర్, ప్రధాన కార్యదర్శి స్వామి, కోశాధికారి సోమయ్య, ఉపాధ్యక్షులు మల్లేష్, ఆనంద్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాధికార యాత్ర విజయవంతం చేద్దాం'



అలంపూర్: బహుజనుల రాజ్యాధికార యాత్రను విజయవంతం చేద్దామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు పిలుపునిచ్చారు. అలంపూర్ చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో బహుజనుల రాజ్యాధికార యాత్ర పోస్టర్‌ను ఆదివారం ఆయన విడుదల చేశారు. ఈ నెల 26వ తేదీన పట్టణంలోని జూనియర్ కళాశాలలో సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ యాత్ర ప్రారంభోత్సవ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్, నాయకులు సుంకన్న, ప్రభుదాసు, విజయ్, మల్లు, రవి, అనిల్, ముప్పారపు తదితరులు ఉన్నారు.

యువతరానికి శివాజీ స్ఫూర్తి



జిల్లా కేంద్రంలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ, బీవీఎఫ్ నాయకులు



అప్పారెడ్డిపల్లి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న యువకులు



రేవల్లిలో..



దొడగుంటపల్లి గ్రామంలో..

వనపర్తిటౌన్: ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాటాలు, దేశభక్తి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెన్నరాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా శివాజీ జయంతి వేడుకలను బహుజన వాలంటీర్స్ ఫోర్స్ అసెంబ్లీ కో-కన్వీనర్ సుభాష్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా టీజేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గోపాల్‌పేట: ఉమ్మడి మండలంలో ఆదివారం శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ మండల కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో శివాజీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. యువకులు పట్టణంలో చిత్రపటంతో ప్రధాన వీధులలో ఊరేగించారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని గ్రామాల్లో శనివారం శివాజీ జయంతిని పురస్కరించుకుని వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. అప్పారెడ్డిపల్లిలో యువజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేశారు.

ఆత్మకూర్: శివాజీ మహారాజ్ గొప్ప దేశభక్తుడని ఆయన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైపర్సన్ గాయత్రి, వైస్‌ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీసీకాలనీలో ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో శివాజీ విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కేక్‌కట్‌చేసి సంబరాలు చేశారు.

వీపనగండ్ల: హిందూ, ముస్లింల ఐక్యత కోసం అహర్నిషలు కృషి చేసిన శివాజీ ఆశయాల కోసం పనిచేద్దామని ఆరెకటిక సంఘం నాయకులు శివాజీ, శంకర్, బాలాజీ, వెంకట్రావు, శ్రీనివాసులు అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘననివాళి అర్పించారు.

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): పెద్దమందడి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శివాజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, ర్యాలీలు చేశారు.

కొత్తకోట: శివాజీ జయంతి వేడుకలను ఆదివారం సాయంత్రం వీహెచ్‌పీ, హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహాన్ని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. శోభాయాత్ర కనుల పండువగా కొనసాగింది.

చిన్నంబావి: మండలంలోని వెలుగొండ, మియాపూర్‌లో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వెల్టూరులో కేఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో శివాజీ విగ్రహావిష్కరణ చేశారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

మదనాపురం: మండల కేంద్రంలో ఆదివారం శివాజీ జయంతిని పురస్కరించుకుని హిందూ వాహిని ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కార్యక్రమానికి అఖిలపక్ష పార్టీల నాయకులు హాజరై పూజలు నిర్వహించారు.



పెబ్బేరు పట్టణంలో శోభాయాత్ర..



మదనాపురంలో భూమిపూజ చేస్తున్న నాయకులు



ఆత్మకూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

త్రైతసిద్ధాంత భగవద్గీత గ్రంథాల పంపిణీ

కొత్తకోటరూరల్ (పెద్దమందడి): త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధ్యాత్మిక గ్రంథాలను ఆదివారం మండలంలోని వెల్టూర్‌లో ప్రజలకు అందజేసినట్లు కమిటీ సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివితే జ్ఞానంతో పాటు మనస్సుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. అందుకే ప్రజలకు చేరే విధంగా ఇంటింటికీ గ్రంథాలను పరిచయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాసన్న, నర్సింహ, శేఖర్‌రెడ్డి, శివ, పురుషోత్తం, నాగరాజు, శాంతన్న, బాలకృష్ణ, సుజాత, అనిత ఉన్నారు.



భగవద్గీత గ్రంథాలను అందజేస్తున్న సభ్యులు

అమరుల ఆశయాల సాధనకు పనిచేద్దాం



విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

వీపనగండ్ల: పేద ప్రజల బాగుకోసం అహర్నిశలు పనిచేసి నక్సలైట్లు వేసిన బాంబుదాడిలో మృతి చెందిన కామ్రేడ్ నర్సింహ ఆశయాల కోసం పనిచేద్దామని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, వెంకటయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కామ్రేడ్ నర్సింహ వర్ధంతి సభను 21వ తేదీన మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. స్వతహాగా అంబలి కేంద్రాలను నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలిచిన నర్సింహ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. మహాసభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా నాయకులు, ప్రజా నాట్యమండలి కళాకారులు పాల్గొంటారని కార్యక్రమ విజయవంతం కోసం తమవంతు ఆర్థిక సాయం అందజేయాలని వారు గ్రామంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఆశన్న, వెంకన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈదమ్మ జాతర



దేవాలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణ

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో వారం రోజులుగా నిర్వహించిన ఈదమ్మ తల్లి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. 12వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలను శాలివాహన సంఘం సభ్యులనాధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. బోనాలు, కోడిపుంజులు, పొటేళ్లు బలిచ్చారు.అమ్మవారి దేవాలయం ముందు నుంచి ప్రధాన రహదారి వరకు స్వీట్లు, ఆటవస్తువులు, గాజులు, తినుబండారాలు తదితర పలురకాల దుకాణాలను ఏర్పాటు చేశారు. చేస్తున్న మహిళలు



ఖిల్లాఘనపురంలో ఈదమ్మ మాందాతలు

'సమస్యల పరిష్కారానికి ముందుంటాం'

కొత్తకోట: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ టీఎస్ ఎప్పుడు ముందుంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపరిచిన గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లారు. ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఏప్రిల్ నుంచి ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించడంలో సంఘం ఎంతో కృషి చేసిందని తెలిపారు. మాడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు సైతం ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించేలా పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులకు టైమ్‌స్కేల్‌ను వర్తింపచేసేటట్లు చూస్తామని అన్నారు. వారికి చైల్డ్‌కేర్ సెలవులు, కేర్‌టేకర్‌ను ఏర్పాటు చేసేట్లు జీవో తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వరప్రసాదరావు, బౌద్ధ రెడ్డి, సూర చంద్రశేఖర్, సత్యనారాయణ, భక్తరాజు, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

నేటి నుంచి పరమేశ్వరస్వామి జాతర



ఆత్మకూర్ చెరువులో పరమేశ్వరస్వామి ఆలయం

వారం రోజుల పాటు జాతర, మూడు రోజులు తేరు మహోత్సవం

ఆత్మకూర్: పట్టణంలోని చెరువులో వెలసిన స్వయంభూ పరమేశ్వరస్వామి జాతర సోమవారం నుంచి ప్రారంభం కానుంది. 21, 22, 23వ తేదీల్లో రాత్రి 9గంటలకు తేరుమహోత్సవం కన్నులపండువగా నిర్వహించనున్నారు. ఆత్మకూర్ సంస్థానాధీశుల కాలం నుంచి పరమేశ్వరస్వామి ఉత్సవాలు గతంలో ఘనంగా నిర్వహించేవారు. కొన్ని అని కారణాల వల్ల జాతర పల్చబడిన నేపథ్యంలో పట్టణంలో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు పెద్ద ఎత్తున నిర్వాహకులు ఏర్పాట్లు చేపడుతున్నారు. వారం రోజుల పాటు జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళ, బుధ, గురువారం రాత్రిళ్లు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలతోపాటు పల్లకీసేవ, రథోత్సం ఘనంగా నిర్వహించనున్నారు.



కొలువుదీరిన పరమేశ్వరుడు

రక్తదానం చేసిన యువత



రక్తదానం చేస్తున్న కాళీమాత భక్తబృందం

వనపర్తి క్రైం: శివాజీ జయంతి శోభయాత్రను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పాతబజార్ కాళీమాత భక్త బృందం యువకులు బాలనగర్ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శోభాయాత్ర బాలానగర్, పాతబాజర్, రాజీవ్‌చౌరస్తా మీదుగా సాగింది.

తారకరత్నకు ఘన నివాళి

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారకరత్న మృతిపై ఆదివారం నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజశేఖర్, రామన్‌గౌడ్, బాలస్వామి, మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు ఆచరణీయం

స్టేషన్ మహబూబ్‌నగర్: ధ్యాన, జ్ఞాన మార్గం సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు అన్నారు. బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మహబూబ్‌నగర్ జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు కోసం ఆదివారం జిల్లా కేంద్రంలోని భౌద్ధ ధర్మ సమాజ్ బుద్ధ భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతినిధులు మాట్లాడుతూ బుద్ధుడి బోధనలు ఆచరణనీయమని అన్నారు. భౌద్ధ ధర్మ వ్యాప్తి, ధ్యాన జ్ఞాన మార్గ వ్యాప్తి కోసం ప్రభుద్ధ భారత్ నిర్మాణమే ఏజెండాగా ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఆది లక్ష్మయ్య, కన్వీనర్‌గా ప్రవీణ్‌కుమార్, కోకన్వీనర్లుగా రాములమ్మ, రామలింగం, గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా అశోక్ కుమార్, జంగయ్య, వెంకట్రాములు, సురేష్ కుమార్, చెన్నయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. సమావేశంలో బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పరంధాములు, ఉపాధ్యక్షులు సత్తయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంజీవరెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న బీఎస్ఐ ప్రతినిధులు

పిరమిడ్ ధ్యాన కేంద్రానికి భూమిపూజ..

దేవరకద్ర: కౌకుంట్ల మండలం ఇస్రంపల్లిలో ఆదివారం పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. పిరమిడ్ వల్ల భూమిశక్తి పెరిగి ఓజోన్ పొర అభివృద్ధి చెందుతుందన్నారు. పిరమిడ్ ధ్యానం వల్ల విశ్వమయ ప్రాణశక్తి అధికంగా త్వరితగతిన పొందుతామన్నారు. ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయం ధ్యానం కోసం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన్య ప్రతినిధులు శివరాములు, స్థలదాత రాజుస్వామి, సభ్యులు పరిమళ, గోపాల్, శేఖర్, రాజు, సత్యన్న, శ్రీను, కృష్ణయ్య, దేవన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



పాన్‌గల్‌లో పూజలు చేస్తున్న ఆశ్రమ పీఠాధిపతులు

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లి కాశీ విశ్వనాథ తపోవన ఆశ్రమంలో మహా శివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆశ్రమంలో చివరి రోజు అన్నాభిషేకం, మహా మంగళ హారతి, శాంతి మంత్రాలు వెంకట్ బ్రహ్మచారి, పీఠాధిపతి తిరుపతి తీర్థానంద స్వామి, కృష్ణానంద స్వామి ఆధ్వర్యంలో చేపట్టారు.

గోపాల్‌పేట: శివరాత్రి సందర్భంగా ఉపవాసాలు ఉన్న భక్తులు ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలను దర్శించుకున్నారు. గాజుల కోనేరు, బుద్దారం గండి ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

ఆత్మకూర్‌లో ప్రత్యేక పూజలు

ఆత్మకూర్: మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీశైలం మల్లన్నకు ఇరుముడులు సమర్పించిన మాలధారులు ఆదివారం స్థానిక బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో, చెర్లపరమేశ్వరస్వామి ఆలయంలో, బీసీ కాలనీలోని శివుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి జలాభిషేకం, భజన కార్యక్రమం నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు, దీక్షపరులకు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో శివపూజలు

ఖిల్లాఘనపురం: మండలంలోని గ్రామాల్లో ఆదివారం శివ పూజలు నిర్వహించారు. శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రాత్రివేళలలో జాగరణ చేశారు. పర్వతాపురం, ఖిల్లాఘనపురం కుర్వగేరి శివాలయం వద్ద అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణం కనుల పండువగా సాగింది. ఆదివారం ఉదయం ఉపవాసదీక్షలు చేసిన భక్తులు శివాలయాలకు చేరుకుని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): మహాశివరాత్రి సందర్భంగా మండలంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయంలో అభిషేకం, హోమం నిర్వహించడంతో పాటు వేదమంత్రాలతో పండితులు ఆదిదంపతుల కల్యాణోత్సవాన్ని చేశారు. మండల కేంద్రంలోని భక్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో హాజరయ్యారు.



అప్పారెడ్డిపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వీరన్న గుట్టపై పూజలు చేస్తున్న భక్తులు



పెద్దమందడి శివాలయంలో కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

ముగిసిన ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కోడేరు: మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం ప్రారంభమైన ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉదయం స్వామివారికి కల్యాణోత్సవం, పూర్ణాహుతి, బలిహరణ, మహానివేదన, మహామంగళ హారతి తదితర పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు జంగం శివయ్య తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.